క్లుప్తంగా

బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ



పెద్దవంగర: ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశా నిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నర్సింహరావు వర్ధంతిని తొర్రూరు డివిజన్ కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో పీవీ నర్సింహరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బూరుగుల స్రవంతి, నాయకులు అచ్చిరెడ్డి, రామ్మూర్తి, సంజీవ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



మహబూబాబాద్ అర్బన్: ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ జోనల్ గిరిజన క్రీడా ఉత్సవాల్లో మానుకోట జిల్లా కేంద్రానికి చెందిన గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల విద్యార్థులు పలు క్రీడల్లో ప్రతిభ చాటారని ఆశ్రమ పాఠశాల హెచ్ఎం భరత్ కిషన్‌నాయక్ శనివారం తెలిపాడు. జీవన్, అఖిల్ క్యారంలో, రాజేష్, భానుప్రసాద్ వాలీబాల్‌లో, రామ్ చరణ్ ప్రశాంత్ అర్చరీలో, కిరణ్, జీవన్ అథ్లెటిక్‌లో విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. క్రీడాకారులను ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రపతిని కలిసిన రిటైర్డ్ ఐఏఎస్



కురవి: హైదరాబాద్‌లో రాష్ట్రపతి ద్రౌపతిముర్మును సీరోలు మండలానికి చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తేజావత్ రామచంద్రునాయక్ దంపతులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.

ఎంపీపీ పదవికి రాజీనామా



గార్ల: గార్ల ఎంపీపీ ఎం.శివాజీచౌహాన్ తన ఎంపీపీ పదవికి రాజీనామా చేస్తూ, రాజీనామా పత్రాన్ని శనివారం జిల్లా జెడ్పీ సీఈఓకు సమర్పించాడు. తన వ్యక్తిగత కారణాలతో రాజకీయ పరిస్థితుల దృష్ట్యా రాజీనామా చేస్తున్నట్లు ఎంపీపీ ప్రకటించాడు. అనంతరం బీఆర్ఎస్ సభ్యత్వానికి సైతం రాజీనామా చేసి, రాజీనామా పత్రాన్ని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవితకు అందజేశాడు.

జాతీయ రైతు దినోత్సవం



తొర్రూరు రూరల్: పంటల సాగులో రైతులు మెళకువలు పాటించాలని తొర్రూరు రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ మంగళపెల్లి కృష్ణమూర్తి అన్నారు. శనివారం మండలంలోని మాటేడు గ్రామంలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు కుంభం వెంకట్‌రెడ్డి, వీరన్న, వెంకన్న, వెంకటసోములు, నరేష్, మధుసూదన్‌రెడ్డి, సోమయ్య పాల్గొన్నారు.

ఉత్తమ రైతు అవార్డుల ప్రదానం



నెల్లికుదురు: రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని రైతు సహాయ వేదిక హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ఉత్తమ రైతులకు శనివారం అవార్డులను కలెక్టర్ శశాంక చేతుల మీదుగా అందించారు. మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన కాలేరు నేతాజీ, మండల కేంద్రం శివారు తండాలోని జాటోతు అరుణ, మధనతుర్తి గ్రామానికి చెందిన పయ్యావుల మహేష్‌లను ఉత్తమ రైతులుగా ఎంపిక చేసి అవార్డులను అందించారు.

ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం

మహబూబాబాద్ రూరల్: వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామంలో గల శ్రీవేంటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక ఉత్తర ద్వార దర్శనం పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణకర్త నామిరెడ్డి సంయుక్త ఫ్యామిలీ ట్రస్ట్ చైర్మన్ నామిరెడ్డి సీతారాంరెడ్డి, హమేంద్రాదేవి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని రెడ్యాల గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామివారి దేవాలయంలో స్వామివారు, అమ్మవార్లను ఉత్తరద్వార దర్శనంలో కొలువుదీర్చి ఆలయ అర్చకులు కృష్ణకిషోర్ త్రిపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, ఎన్నారై వెన్నం విజయకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

కేసముద్రం: మండలంలోని అమీనాపురం గ్రామంలో గల శ్రీభూనీలా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తరద్వార దర్శనం చేసుకున్న భక్తులు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, ఉమా దంపతులు స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వోలం మురళీ, ప్రధాన కార్యదర్శి బచ్చు పరమేశ్వర్, ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ అంబటి లక్ష్మీ, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, సర్పంచ్‌లు సంజీవరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: మరిపెడ మండలం పలు గ్రామాల్లోని ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని రాంపురం అభయాంజనేయ స్వామి ఆలయంలో భక్తుల రాగా అర్చకులు వారికి పూజలు జరిపించి తీర్థప్రసాదాలు అందజేశారు.

మరిపెడ: ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని మరిపెడలోని శివాలయం, రామాలయంలో భక్తులు తెల్లవారు జాము నుంచే ఆలయాలకు చేరుకొని పూజలు నిర్వహించారు.

దోర్నకల్: ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్థానిక బ్యాంక్ స్ట్రీట్ వేంకటేశ్వరాలయంలో ఆలయ అర్చకులు రామానుజాచార్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం ద్వారా పెద్ద సంఖ్యలో భక్తులు భగవంతుడిని దర్శనం చేసుకున్నారు.

గూడూరు: మండల కేంద్రంలోని సనాతన శివాలయం, శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు కుటుంబ సమేతంగా చేరుకొని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.

గార్ల: గార్ల వేంకటేశ్వరస్వామి, లక్ష్మీనారాయణస్వామి, మర్రిగూడెం వేంకటేశ్వరస్వామి దేవాలయాల్లో భక్తులు ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకొని భక్తి పారవశ్యం పొందారు.



కేసముద్రం: అమీనాపురం ఆలయంలో ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతుల పూజలు



మహబూబాబాద్ రూరల్: జమాండ్లపల్లిలో పూజలు చేస్తున్న నామిరెడ్డి దంపతులు



గూడూరు: సనాతన శివాలయంలో పూజలో పాల్గొన్న భక్తులు



గార్ల: లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో..



మరిపెడ రూరల్: రాంపురం శివాలయంలో..



దోర్నకల్: వేంకటేశ్వరాలయంలో..



మరిపెడ రామాలయంలో..

జాతీయ వినియోగదారుల దినోత్సవం

మహబూబాబాద్ అర్బన్: వినియోగదారుల హక్కులతో పాటు వారి బాధ్యత, చట్టాల గురించి తెలుసుకోవాలని మహబూబాబాద్ వినియోగదారుల సంక్షేమ మండలి ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో శనివారం జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మైస శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని డిసెంబర్ 24న నిర్వహిస్తున్నారని, దేశంలో వినియోగ విద్య అవగాహన లేకపోవడం వల్లనే పౌరులందరూ ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో జానీ, ఇన్‌చార్జ్ హెచ్ఎం గిరిజ, ఉపాధ్యాయురాలు శ్రీవాణి, వసంత, తదితరులు పాల్గొన్నారు.

25 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

తొర్రూరు: సుదీర్ఘకాలం అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం వెసక్టమీ ఆపరేషన్లు నిర్వహించారు. కేవలం మూడు నిమిషాల వ్యవధిలో 25 మంది పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ గుండాల మురళీధర్ మాట్లాడుతూ.. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవడానికి పురుషులు వెనుకడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. అత్యధిక శాతం మహిళలే ట్యూబెక్టమీ చేయించుకుంటున్నారని తెలిపారు. మహబూబాబాద్ ఆస్పత్రి ఏరియా ఆస్పత్రి నుంచి డాక్టర్ ప్రదీప్‌రెడ్డి సర్జరీ చేపట్టగా డాక్టర్ జ్వలిత పర్యవేక్షణలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు నందన, వంశీకృష్ణ, మానస, హెడ్‌నర్సు సుగుణ, మాధవి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పాలకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తా

● ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

నెల్లికుదురు: పాలకుడిగా కాదు సేవకుడిగా ప్రజలకు సేవ చేయమని ప్రజల ద్వారా ఏసయ్య తనను ఎమ్మెల్యేగా మీ ముందు ఉంచాడని, ఒక్కొక్కటిగా సమస్యలన్నీ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పరిష్కరిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని బాప్టిస్ట్ చర్చిలో శనివారం పాస్టర్లు, స్థానిక నాయకులతో కలిసి క్రిస్టియన్లకు క్రిస్మస్ కానుకలను అందజేశాడు. కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరిరెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, ఎంపీడీఓ శేశాద్రి, డిప్యూటీ తహసీల్దార్ తరంగిణి, వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, నాయకులు లక్ష్మారెడ్డి, గుట్టయ్య, బాలాజీనాయక్, మండల పాస్టర్ల సంఘం అధ్యక్షుడు సుధాకర్ అనుదీప్, పవన్, అబ్రహం పాల్గొన్నారు.

కేసముద్రం: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. శనివారం కేసముద్రం, ఇనుగుర్తి మండల కేంద్రాల్లో క్రిస్మస్ సందర్భంగా పలువురు నిరుపేద క్రిస్టియన్‌లకు ప్రభుత్వం తరపున క్రిస్మస్ కిట్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోలేదని, కేవలం అధికార పార్టీకి కొమ్ముకాసేవారిని, డబ్బులున్న వారినే పట్టించుకుందని విమర్శించాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించడం సంతోషకరమన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి, అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపాడు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రరావు, సర్పంచ్ బట్టు శ్రీనివాస్, ఏఓ వెంకన్న, ఏపీఎం రాజేర్, పాస్టర్ పిల్లి కుమారస్వామి పాల్గొన్నారు.



నెల్లికుదురు: కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ మేలు

● ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

మరిపెడ/దంతాలపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నిరకాల మతాల వారికి మేలు జరుగుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. మరిపెడలోని భార్గవ ఫంక్షన్ హాలులో శనివారం మరిపెడ, చిన్నగూడూరు మండలాల్లో పేదలైన క్రిస్టియన్‌లకు దుస్తులు పంపిణీ, 56మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశాడు. దంతాలపల్లిలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో కానుకలు పంపిణీ చేశాడు. అందరం కలిసికట్టుగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, మహేందర్, భాస్కర్, చారి, దేవరాజ్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఎంపీడీఓ ధన్‌సింగ్, మండల అధ్యక్షుడు రఘువీరారెడ్డి, యుగేందర్‌రెడ్డి, అంబరిషా, అప్సర్, తాజుద్దీన్ పాల్గొన్నారు.



మరిపెడ: చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

ఇరుముడిలో పాల్గొన్న ఎమ్మెల్యే

మరిపెడలోని శివాలయంలో శివస్వాములు ఇరుముడి సందర్భంగా శనివారం ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ పాల్గొన్నారు. స్వాములకు పాదాభివందనం చేశాడు. ఈసందర్భంగా మరిపెడ పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించాడు.

పాఠశాలల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు



దోర్నకల్: సెయింట్ ఆగ్నెస్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు



దంతాలపల్లి: దాట్ల పాఠశాలలో..



మహబూబాబాద్ అర్బన్: హోలీ వర్డ్స్ స్కూల్‌లో..

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల్లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాచారం ఇవ్వలేదు

కేసముద్రం: క్రిస్మస్ పండుగ సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ సమక్షంలో నిర్వహించిన కిట్ల పంపిణీ కార్యక్రమానికి అధికారులు తనకు ఎలాంటి సమాచారం అందించలేదని ఇనుగుర్తి సర్పంచ్ రామ్మూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచారం ఇవ్వకుండా అవమానపరచడం సరికాదని పేర్కొన్నాడు.

పరామర్శ

కురవి: మండలంలోని పెద్దతండాజీపీలో ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ సోదరుడు కిషన్‌నాయక్ ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. ఈమేరకు శనివారం సత్యవతిరాథోడ్, కుటుంబ సభ్యులనుఎమ్మెల్యే రాంచంద్రునాయక్ పరామర్శించాడు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, వీరభద్రం, రామునాయక్, తదితరులు పాల్గొన్నారు.

రహదారి కోసం భూసర్వే

దోర్నకల్: గార్ల రైల్వే గేటు నుంచి సమ్మర్ స్టోరేజి వరకు ఏర్పాటు చేస్తున్న బైపాస్ రోడ్డు కోసం అవసరమయ్యే భూమిని శనివారం సర్వే నిర్వహించారు. ఆర్అండ్‌బీ ఏఈ చైతన్య, సర్వేయర్ వెంకన్న ఆధ్వర్యంలో సెయింట్ ఆగ్నేస్ పాఠశాల సమీపం నుంచి సమ్మర్ స్టోరేజీ సమీపంలోని ఆర్ అండ్ బీ రోడ్డు వరకు సర్వే నిర్వహించారు. రోడ్డు నిర్మాణం కోసం గార్ల మండల పరిధిలో మూడెకరాలు, దోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో ఏడెకరాల వరకు భూమి అవసరమవుతుందని 1.4 కిలోమీటర్ల రోడ్డును నిర్మించనున్నట్లు ఏఈ చైతన్య తెలిపాడు.

పిల్లలను చదివించాలి

గూడూరు: పిల్లలను చదివించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదని, ప్రతీ ఒక్కరు బడికి పంపించాలని ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని మర్రిమిట్టలో శనివారం ఏఎస్‌సీ సర్వేలో భాగంగా (బడీడు, బడి బయటి పిల్లలను గుర్తించి బడిలో చేర్పించుట)లో ప్రతీ ఇంటి ఇంటికీ తిరిగి సర్వే నిర్వహించారు. ఈసర్వేను ఏఎంఓ పరిశీలించారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు బావుసింగ్, రవికుమార్ పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

కేసముద్రం: ఈనెల 26న నిర్వహించనున్న సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ శనివారం తెలిపారు. నాయకులు కాసు సాయిచరణ్, లింగస్వామి, శరత్, తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకల పంపిణీ



గార్ల: కానుకలు పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ దుర్గాప్రసాద్, ఎస్సై వెంకన్న



తొర్రూరు: కానుకలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య



పెద్దవంగరలో పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

గార్ల: పేద క్రిస్టియన్లకు క్రిస్మస్ దుస్తులను శనివారం గార్లలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ పంపిణీ చేశారు. పేదలకు ఒక పూట భోజనం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.30వేల నగదును పాస్టర్లకు అందజేశాడు. కార్యక్రమంలో ఎస్సై బానోత్ వెంకన్న, డీటీ సుధాకర్, ఆర్ఐలు రామకృష్ణ, స్వప్న, పాస్టర్లు, జాన్‌పాల్, పాల్, ఇసాక్, జోషఫ్ పాల్గొన్నారు.

పెద్దవంగర: మండల కేంద్రంలోని చర్చిలో క్రైస్తవ నిరుపేదలకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరి, జెడ్పీటీసీ జ్యోతిర్మయి, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఐ లస్కర్, బీఆర్ఎస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఐలయ్య, సురేష్ పాల్గొన్నారు.

తొర్రూరు: మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్ క్రిస్టియన్లకు క్రిస్మస్ కానుకలను అందజేశాడు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కమిషనర్ సరస్వతి, తహసీల్దార్ వినోద్ కుమార్, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పాస్టర్లు పాల్గొన్నారు.

గంగారం: మండల కేంద్రంలో ఎంపీపీ సువర్ణపాక సరోజన, జెడ్పీటీసీ ఈసం రమ నిరుపేద క్రిస్టియన్లకు దుస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాము, వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్ర పోతయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అక్రమాలపై విచారణ జరిపించాలి

నెహ్రూసెంటర్: ఉపాధిహామీ పనుల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న శనివారం డిమాండ్ చేశారు. జిల్లాలో సోషల్ ఆడిట్ బృందాలు చేపడుతున్న సామాజిక తనిఖీల్లో ఉపాధి పనుల్లో అక్రమాలు జరిగాయని, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై అధికారులు చర్య తీసుకోవాలన్నారు.

'సరైన సమాచారం ఇవ్వలేదు'

నెహ్రూసెంటర్: ఆర్టీఐ యాక్ట్ ద్వారా దరఖాస్తు చేసుకోగా తనకు సరైన సమాచారం ఇవ్వలేదని జిల్లా కేంద్రానికి చెందిన ఏకు నాగిరెడ్డి కలెక్టర్‌కు శనివారం వినతిపత్రాన్ని అందజేశాడు.

'పది ఫలితాలపై ప్రత్యేక దృష్టి'

బయ్యారం: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్టు హెచ్ఎంలు తెలిపారు. శనివారం డీఈఓ టెలికాన్ఫరెన్స్ అనంతరం నిర్వహించిన సమావేశంలో హెచ్ఎంలు దేవేంద్రాచారి, లక్ష్మణ్‌రావు, లింగరాజు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు మాట్లాడారు.

నేడు శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ఠపై సమావేశం

మహబూబాబాద్ రూరల్: అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం సాయంత్రం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని నిర్వాహకులు లక్ష్మీ నరసింహారావు, యోగేశ్వరరావు శనివారం తెలిపారు.

మంత్రికి అభినందనలు



మహబూబాబాద్ రూరల్: రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, ఆమె కుమారుడు సూర్యను హైదరాబాదులో జిల్లా కాంగ్రెస్ యువజన నాయకుడు గుగులోత్ సుభాష్ నాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపాడు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దోర్నకల్: రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కరోనా కేసులు నమోదవుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న కోరారు. స్థానిక గాంధీ సెంటర్ ముత్యాలమ్మతల్లి ఆలయం నుంచి మైకు ద్వారా స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. కరోనా వైరస్ తిరిగి వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కరోనా నిబంధనలను పాటిస్తూ ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వైద్యులను సంప్రదించాలని కోరారు. నాయకుడు యశోధర్‌జైన్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

గార్ల: గార్ల శివాలయంలో అయ్యప్పస్వామి మాలధారణ చేసిన స్వాములకు గార్లకు చెందిన కొదుమూరి రాకేష్, లక్ష్మిశ్రావణి దంపతులు శనివారం స్థానిక మర్రిగూడెం ఆలయ ప్రాంగణంలో భిక్ష పెట్టించారు. అదే విధంగా గార్లకు చెందిన పుల్లఖండం రమేష్‌బాబు అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం కోసం 25కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు కట్టా రమేష్, శివ, చంటి, రామయ్య పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ




దోర్నకల్: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని డోర్నకల్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బందికి శనివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ ఆదేశాల మేరకు వార్డు కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మిశ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఎడమకంటి రవి ఆధ్వర్యంలో 40మందికి పైగా సిబ్బందికి బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సమేర్‌చంద్‌జైన్, ఎల్లావుల హరికృష్ణ, మాదా శ్రీనివాస్, ఖాదర్‌బాబా, ప్రవీణ్, నాగరాజు, భాస్కర్, ఖాసీం పాల్గొన్నారు.

సన్మానం

కురవి: సీరోలు మండలం కొత్తూరు(సీ) ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం వరదరాజులు పదోన్నతిపై సిద్దిపేట జిల్లాకు బదిలీపై వెళ్తుండగా, శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ యానాల గంగాధర్‌రెడ్డి, హెచ్ఎం ఇస్లావత్ లచ్చిరాం, వేణు, సుగుణాకర్, భద్రు, రవి, వెంకటాచలం పాల్గొన్నారు.

ఎకరంన్నర మిరపతోట ధ్వంసం



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామ శివారులోగల ఇద్దరు రైతులకు చెందిన ఎకరంన్నర మిరపతోటను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా బాధిత రైతులు రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కంబాలపల్లి గ్రామ శివారులో చంద యాకయ్యకు సంబంధించిన ఎకరం మిరపతోట, జంగిలి రాజయ్యకు సంబంధించిన అర ఎకరం మిరపతోటను ఈనెల 21వ తేదీన గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. సంచారం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు శనివారం సదరు మిరపతోటలను సందర్శించి బాధిత రైతులను ఓదార్చాడు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చీరిక ఉపేందర్ రెడ్డి, వెంకన్న, లింగన్న పాల్గొన్నారు.